స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం



పల్నాడురోడ్డులో అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: అందరికీ ఆదర్శనీయుడు, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. శనివారం అబ్దుల్ కలామ్ వర్ధంతిని పురస్కరించుకొని మైనార్టీ నాయకులతో కలసి పల్నాడురోడ్డులోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రామేశ్వరం అనే చిన్న గ్రామంలో పేదరికంలో పుట్టి ప్రతిరోజూ సైకిల్‌పై 12 కిలోమీటర్లు ప్రయాణించటమే గాకుండా పేపర్‌బాయ్‌గా పనిచేసి కష్టపడి చదువుకొని తన మేధాశక్తితో శాస్త్రవేత్తగా పేరు గాంచి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగారన్నారు. దేశ శాస్త్రీయ రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. దేశానికి మిస్సైల్స్ అభివృద్ధి చేయటంలోను విశేష కృషి చేసి భారత సైన్యానికి కావాల్సిన శక్తిని సమకూర్చారని కొనియాడారు. గుండె రోగులకు సంబంధించిన స్టెంట్‌ను ఉత్పత్తి చేసి కేవలం రూ.60 వేలకే అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి కలాం అన్నారు. పేద కుటుంబంలో పుట్టి రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన వ్యక్తిని, నేటి యువతకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాల నాయకులకు కూడా ఆదర్శనీయుడని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి మాస్టారు సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఇది తమకు చాలా గర్వంగా ఉందన్నారు. నాయకులు షేక్ కరిముల్లా, మహబూబుసుభాని, షేక్ ఖాదర్ బాష, సయ్యద్ ఖాదర్‌బాష, మద్దిరెడ్డి నరసింహారెడ్డి, హాలీవుడ్ రఘు, మల్లెల అశోక్, పాదిలే ఖాజా పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు

చిలకలూరిపేట: మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు అని ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి శనివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతలో స్ఫూర్తిని నింపారని చెప్పారు. నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బి.శ్రీనునాయక్, కుంబా నాగేశ్వరరావు, చిన్నా నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, డి.డేవిడ్, రాంబాబు నాయక్, తుర్లపాటి నగేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో..

నరసరావుపేట: ఏపీజే అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా నుంచి రాష్ట్రపతి వరకు కలాం దేశం కోసం చేసిన సేవను ఎల్లప్పుడూ మనం స్మరించుకోవాల్సిందేనని పేర్కొన్నారు. నాయకులు పులిమిరామిరెడ్డి, కొట్టా కిరణ్, వాసిరెడ్డి రవి, కొవ్వూరు బాబు, మస్తాన్ షరీఫ్, గుంగుల పెద్దిరెడ్డి పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



చిలకలూరిపేటలో అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సమష్టి కృషితోనే సత్ఫలితాలు

- లింగారావుపాలెం గ్రామ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపకుడు సుబ్బారావు
- జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులకు అభినందన సభ



అభినందన సభకు హాజరైన గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు

యడ్లపాడు: ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే ఉత్కృష్ట ఫలితాలు లభించాయని లింగారావుపాలెం గ్రామ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపకుడు కాళహస్తి సుబ్బారావు తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరంలో లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులకు గ్రామస్తులు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో అత్యధిక ఉత్తీర్ణతను సాధించేందుకు కృషి చేయడం ప్రశంసనీయమన్నారు. 10వ తరగతిలో సయ్యద్ జావెద్ 580 మార్కులు, గాండ్ల సుకాంత్ 574 మార్కులు సాధించడంతో పాటు వీరిద్దరు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం గర్వకారణమన్నారు. అలాగే 500లకు పైగా మార్కులు సాధించిన వారు మరో 12 మంది ఉండడం విశేషమన్నారు. అదే ఏడాది ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం క్రీడా రంగం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయుల అంకిత భావం, సమగ్ర విద్యా ప్రణాళికకు ఇది తార్కాణం అన్నారు. కార్యక్రమంలో నంబూరు బసవయ్య, శివరామకృష్ణయ్య, వీరాంజనేయులు, గుంటుపల్లి రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు తోకల వీరరాఘవయ్య, మండెపూడి సాంబశివరావు, గోగడ హరిబాబు, రావూరి వెంకటేశ్వర్లు, కట్టా బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సచివాలయం కార్యదర్శిపై విచారణ



సాతులూరులో విచారణ నిర్వహిస్తున్న ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్

నాదెండ్ల: సాతులూరు సచివాలయం–2 కార్యదర్శి రమేష్ బాబుపై స్థానిక టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలపై ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్ శనివారం విచారణ చేపట్టారు. రమేష్‌బాబు గత కొన్నేళ్లుగా సచివాలయం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. పింఛన్ల మంజూరుకు లబ్ధిదారుల నుంచి నగదు వసూలు చేశారని, రోడ్డు కాంట్రాక్టర్ నుంచి కమీషన్ దండుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రమేష్‌బాబు సెలవు పెట్టారు. అయితే టీడీపీ నాయకుల ఆరోపణల నేపథ్యంలో శనివారం కార్యదర్శి రమేష్‌బాబును పిలిపించి ఎంపీడీఓ జాకీర్ హుస్సేన్ విచారణ నిర్వహించారు. కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ, తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని, పింఛన్ల మంజూరుకు తాను ఏ ఒక్కరి వద్ద డబ్బులు తీసుకోలేదని ఎంపీడీఓకు వివరించారు. వివరాలు నమోదు చేసుకున్న ఎంపీడీఓ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

కంప్యూటర్ టేబుల్ బహూకరణ



రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడు, రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు శనివారం నేషనల్ హైవే క్యూబ్ రూట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైక్ సెట్, కుర్చీలు, కంప్యూటర్ టేబుల్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో సంతగుడిపాడు జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే మైక్ సెట్‌ను అందజేయగా, రొంపిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలకు 20 కుర్చీలు, ఒక కంప్యూటర్ టేబుల్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బీఎం సుభానీ మాట్లాడుతూ పాఠశాలకు అడిగిన వెంటనే నేషనల్ హైవే క్యూబ్ రూట్ ఫౌండేషన్ వారు కుర్చీలు, కంప్యూటర్ టేబుల్ అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సైదయ్య, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు



ప్రగడ కోటయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చేనేత సంఘం నాయకులు

పెదకూరపాడు: క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న చేనేత రంగానికి జవసత్వాలు ఊదిన మహానుభావుడు ప్రగడ కోటయ్య అన్ని పల్నాడు జిల్లా చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం అన్నారు. మండలంలోని లగడపాడు గ్రామంలో శనివారం చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సత్యం మాట్లాడుతూ కోటయ్య చేనేత రంగం అభివృద్ధికి అలుపెరగని ఉద్యమం చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో చేనేత యువత నడిచి చేనేత అభివృద్ధికి దోహదపడ్డాలన్నారు. గౌరవ అధ్యక్షుడు అనుముల వెంకట్రావు, చేనేత సంఘం నాయకులు మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయ విత్తనాలు పంపిణీ

నార్నెపాడు(ముప్పాళ్ల): పేద ప్రజలకు బాలబాట ద్వారా ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని కార్ప్ సంస్థ పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు అన్నారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో కార్ప్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కూరగాయ విత్తనాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న వారికి గురుకుల పాఠశాలలకు, మోడల్ స్కూల్స్ ప్రవేశాలకు శిక్షణ అందిస్తున్నామన్నారు. బాలబాట ద్వారా పది రకాల కూరగాయ విత్తనాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ఏరియా కో–ఆర్డినేటర్ సీహెచ్ కిషోర్, పాల్గొన్నారు.

క్లుప్తంగా

నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించండి

నరసరావుపేట: ఆర్యవైశ్యులకు కార్పొరేషన్లు, దేవాలయ ట్రస్ట్ బోర్డు లాంటి నామినేటెడ్ పోస్టులతో సముచిత స్థానం కల్పించాలని ఏపీ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు అయినవోలు సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. అనేక వ్యాపారాలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తున్నారన్నారు. దేవాలయాలు, నిత్యాన్న సత్రాలు, వృద్ధాశ్రమాలు, అనాథశరణాలయాలు నిర్వహిస్తున్నారన్నారు. కూటమి గెలుపునకు ఆర్యవైశ్యుల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు. తమ అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు.

ఉద్ధంసింగ్ సంస్మరణ సభను జయప్రదం చేయండి



నరసరావుపేట: బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికంబాన్ని ముద్దాడిన కామ్రేడ్ ఉద్ధంసింగ్ 84వ సంస్మరణ సభను ఈ నెల 31వ తేదీన పిడుగురాళ్లలోని సీపీఎం కార్యాలయంలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కరపత్రం ఆవిష్కరించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, పీడీఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు, ప్రజా కళామండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నం నాగేశ్వరరావు, ఎంసీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్రహం లింకన్ వక్తలుగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పీడీఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఎస్టీయూ స్టేట్ డైరీ కమిటీ కన్వీనర్‌గా పోటు శ్రీనివాసరావు

చిలకలూరిపేట: ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన పోటు శ్రీనివాసరావు ఎంపికయ్యారు. పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. గతంలో శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పట్టణశాఖ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, అసోసియేట్ అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా, కార్యదర్శిగా పని చేశారు. డైరీ కమిటీ కన్వీనర్‌గా ఆయన నియామకంపై ఎస్టీయూ నాయకులు మేకల కోటేశ్వరరావు, వడ్లాన జయప్రకాశ్, బొంతా రవి, షేక్ మస్తాన్‌వలి, జి కోటేశ్వరరావు, సతీష్, షేక్ మగ్బుల్‌బాషా హర్షం వ్యక్తం చేశారు.

డెంగీ కేసుల నమోదుపై అప్రమత్తంగా ఉండాలి

ప్రత్యేకాధికారి విజయభాస్కర్‌రెడ్డి



నాదెండ్ల: సీజనల్ వ్యాధులపై స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి విజయభాస్కర్ రెడ్డి చెప్పారు. మండలంలోని సాతులూరు బొమ్మలాట కాలనీలో ఇటీవల డెంగీ కేసు నమోదైన విషయం విదితమే. బాలికకు డెంగీ సోకి నరసరావుపేటలోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. సమాచారం తెలుసుకున్న ఆయన గ్రామానికి చేరుకుని కాలనీని సందర్శించారు. పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. బ్లీచింగ్, సున్నం చల్లించి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామస్తులు కాచి చల్లార్చిన నీటిని తాగి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయనతో పాటూ పంచాయతీ కార్యదర్శి రాఘవయ్య పాల్గొన్నారు.

మహిళలు, బాలల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు



బొల్లాపల్లి: మహిళలు, బాలల సంరక్షణకు భారతీయ న్యాయ సంహితలో నూతన చట్టాలు అమలులోకి వచ్చాయని మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంరక్షణ అధికారి బి.కృష్ణారెడ్డి తెలిపారు. మిషన్ శక్తి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జెడ్పీ హైస్కూల్లో విద్యార్థినులకు నూతన చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. అనంతరం ఐసీడీఎస్ ఈపూరు ప్రాజెక్టు సీడీపీఓ బి.అరుణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయని, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ షేక్ జిలానీబాషా, ఎంఈఓ–2 కె.పార్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వి.శ్రీదేవి, షేక్ మస్తాన్‌బీ, ఆర్.పద్మజారాణి, మోడల్ స్కూల్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.అపర్ణ, పాండురంగారావు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

నరసరావుపేట: నియోజకవర్గంలో శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మున్సిపల్ సచివాలయ శానిటేషన్ సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత కొద్ది రోజులుగా వర్షాలు తీవ్రంగా పడుతున్న నేపథ్యంలో వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకునే బాధ్యతాయుతమైన స్థానంలో మనం ఉన్నందున ఎప్పుడూ ప్రజల కోసం ముందుండి పని చేయాలని సూచించారు.

వి.రెడ్డిపాలెం ఆరోగ్య కేంద్రం పరిశీలన



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ పద్మావతి

రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పల్నాడు జిల్లా డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.పద్మావతి పరిశీలించారు. హాస్పిటల్‌లో రికార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో పరగటిచర్ల, సంతగుడిపాడు గ్రామాలలో పర్యటించారు. పరగటిచర్లలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సంతగుడిపాడులో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు గురించి వారిని అడిగి తెలుసుకొన్నారు. టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అలాగే హాస్టల్‌లో తయారు అవుతున్న ఆహార పదార్థాలను, సరుకుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.గీతాంజలి, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రేవతిబాయి, ఎంపీహెచ్ఈవో సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సీపీయూ బహూకరణ

రొంపిచర్ల: స్థానిక పోలీస్ స్టేషన్‌కు మండలంలో కర్లకుంట గ్రామానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర నాయకులు వడ్లమూడి వెంకట కిషోర్ కంప్యూటర్ సీపీయూ శనివారం బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.పి.రవీంద్రబాబు, టీడీపీ నాయకుడు నెల్లూరి పాపారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు





గాయపడిన నిర్మల, దేవిక

వినుకొండ(నూజెండ్ల): స్కూటీపై వెళ్తున్న మహిళలను ఆటో ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడిన ఘటన పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో పాత ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. వినుకొండలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న బి.దేవిక, చల్లా నిర్మల స్కూటీపై పట్టణంలోకి వస్తుండగా రోడ్డు దాటే క్రమంలో నరసరావుపేట వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవికకు తీవ్రగాయాలు కాగా నిర్మల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. దేవిక స్థానిక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతోంది. వినుకొండ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్‌కు సేవా పురస్కారాలు



ఇందిరను సన్మానిస్తున్న దృశ్యం

చిలకలూరిపేట: ఉత్తమ సేవలు అందించినందుకు ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట పాస్ట్ ప్రెసిడెంట్ మారెళ్ల ఇందిరకు క్లబ్ ఆఫ్ ఎక్సెలెన్స్, మెంబర్‌షిప్ గ్రోత్, టైటాన్ అవార్డుతో పాటు క్లబ్‌కు 26 అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని రోటరీ హాలులో మారెళ్ల ఇందిరకు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ పూర్వ కార్యదర్శి హరిత, కోశాధికారి రమాదేవి, ఎడిటర్ సాదినేని పద్మలను కూడా సన్మానించారు. క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ గతంలో అధ్యక్షురాలిగా వ్యవహరించిన ఇందిర 134 సేవా ప్రాజెక్టులు రూ.25 లక్షలతో పూర్తి చేసి డైనమిక్ ప్రెసిడెంట్ అవార్డు పొందారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గట్టు రంగారావు, కోలా విజయలక్ష్మి, డాక్టర్ కందిమళ్ల జయమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

యడ్లపాడు: అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదంటూ యడ్లపాడు మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. మండలంలోని ఉన్నవ గ్రామాన్ని అధికారులతో కలసి సందర్శించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఏఓ సాయి శ్రీనివాస్, ఐసీడీఎస్ నాదెండ్ల ప్రాజెక్టు సీడీపీఓ జి.శాంతకుమారి, సూపర్‌వైజర్లు పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సుస్మిత, రజిని ఉన్నారు.

కనపర్రులో ఆధార్ శిబిరం

నాదెండ్ల: కనపర్రులో శనివారం ఆధార్ అప్‌డేట్ సెంటర్ ద్వారా ఆధార్ సేవలందించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరు కాగా, సేవలు మాత్రం నామమాత్రంగానే కొనసాగాయి. సర్వర్‌లో లోపం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా కేవలం 38 ఆధార్ కార్డులు మాత్రమే అప్‌డేట్ చేయగలిగారు. ఈ నెల 23న ప్రారంభమైన ఆధార్ సేవలకేంద్రాలు ఇప్పటి వరకూ సంకురాత్రిపాడు, గొరిజవోలు, చందవరం, సాతులూరులో జరగ్గా శనివారం కనపర్రులో నిర్వహించారు.

యువకుడికి గాయాలు

యడ్లపాడు: రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. వట్టిచెరుకూరు మండలానికి చెందని బి.తిరుపాలు వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్‌పై చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వెళుతున్న క్రమంలో యడ్లపాడు గ్రామంలోని సినిమాహాల్ సెంటర్ వద్ద బైక్ అదుపుతప్పింది. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంలో గాయపడిన తిరుపాలును చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న ఎస్ఐ ఫిరోజ్‌ఖాన్

ఈపూరు: శిక్షా సప్తాహ్‌లో భాగంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్‌ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకాన్ని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. బాగా చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ మాస్టార్ రామకృష్ణారెడ్డి, ఏపీఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

శావల్యాపురం మండలంలో..

శావల్యాపురం: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు పెంపకం అవసరమని ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక శ్రీరామా పబ్లిక్ స్కూల్లో మొక్కలు నాటుదాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం నినాదంతో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 300 మొక్కలు నేరేడు, జామ, వేప మొక్కలు విద్యార్థులకు పంపిణీ చేసి శ్రీరామా పబ్లిక్ స్కూలు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేవీ మోహన్‌చంద్, కొత్తలూరు గ్రామ సర్పంచి గుంటూరు సాంబశివరావు, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ కె.రత్నకుమారి, కామినేని లక్ష్మీనారాయణ, బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో..

బొల్లాపల్లి: శిక్షా సప్తాహ్‌లో భాగంగా 6వ రోజు ఎకో క్లబ్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఎంఈఓ –2 కె.పార్వతి, ఐసీడీఎస్ సీడీపీఓ బి.అరుణ, హెచ్ఎం కె.అపర్ణ, పాండురంగారావు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు ఆరో రోజుకు చేరాయి. శనివారం ఈసీఓ క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ స్కూల్ న్యూట్రిషన్ డే ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి నాయక్ మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పండ్లు, పూలు, ఔషధ గుణాలు ఉన్న మొక్కలు నాటారు.

శావల్యాపురంలో..

శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం బోడ్డపాటి విజయలక్ష్మి, బెజవాడ నాగేశ్వరరావు, గరికపాటి రవి, కుమ్మరి శ్రీనివాసరాజు, సుభాష్‌చంద్రారెడ్డి, కోటేశ్వరరావు, కవిత, షహనాజ్, ఎస్‌కే హబి, బి.భువనేశ్వరి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

యడ్లపాడు: పర్యావరణాన్ని కాపాడాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందని హెచ్ఎం కేవీ రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు. లింగారావుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటుపల్లి రమణయ్య, నంబూరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ఎస్‌కే అబ్దుల్‌సలాం, బి.రామాంజనేయులు పాల్గొన్నారు.

కనపర్రులో..

నాదెండ్ల: కనపర్రు ప్రాథమిక పాఠశాల (బీపీఆర్)లో శనివారం ఆరో రోజు శిక్షా సప్తాహ్ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మొక్కలు నాటారు. గ్రామానికి చెందిన వజ్జా సింగయ్య, మల్లవరపు జయప్రసాద్ ఆర్థికసాయంతో మొక్కలు నాటారు. హెచ్ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శైలజ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మొక్కలే ప్రాణవాయువులు..

చిలకలూరిపేటటౌన్: మొక్కలే ప్రాణవాయువులని హెచ్ఎం బి.వెంకటేశ్వర్లు చెప్పారు. మండలంలోని బొప్పూడి జెడ్పీహై స్కూల్లో శనివారం మొక్కలు నాటారు. శిక్షా సప్తాహ్ ఆరోరోజు కార్యక్రమంలో భాగంగా ఎకో క్లబ్ ఆవశ్యకత, పోషకాహారం ప్రాధాన్యాన్ని వివరించారు.